# చేవెళ్ల గడ్డ.. కాసానిదే..

**బడుగులమంతా ఏకమై గెలిపించుకుంటామని స్పష్టీకరణ**

**జాగ్రత్తగా లేకుంటే రాజకీయ నాయకులు చిన్నచూపు చూస్తారని హెచ్చరిస్తున్న బీసీ సంఘాల నేతలు**

రాజ్యాధికారం కోసం బడుగులమంతా ఏకమవ్వాల్సిన సమయం వచ్చిందని బీసీ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. బీసీల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు. బడుగులు బలపడొద్దని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ఈ ఎన్నికల్లోనే తిప్పి కొడదామని పిలుపునిస్తున్నారు. వాస్తవాలను గ్రహించి ముందుకు సాగితే రాజ్యాధికారం తప్పకుండా సాధ్యమేనని చెబుతున్నారు. బీసీ బిడ్డను గెలి పించుకోకపోతే రాజకీయ పార్టీలు బీసీలను చిన్నచూపు చూస్తాయని హెచ్చరిస్తున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని.. బీసీలను ఓటు బ్యాంకుగా చూసే నాయకులకు ఈ ఎన్నికల్లో వేసే ప్రతి ఓటూ చెంప పెట్టులా ఉండాలని సూచిస్తున్నారు. చేవెళ్ల గడ్డపై 'కాసాని'దే జయకేతనమని, బడుగులమంతా ఏకమై గెలిపించుకుని తీరుతామని ప్రతిన బూనుతున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ)

### కాసానికి బీసీల మద్దతు ఉంటుంది..

-శంకర్ యాదవ్, రామన్నగూడ మాజీ సర్పంచ్ ,చేవెళ్లటౌన్

బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు సముచిత ప్రాధాన్య మిచ్చింది. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు కేసీఆర్ టికెట్ కేటాయించడంతో ఆయన్ను గెలి పించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపైనా ఉన్నది. కాసానిని గెలిపించి.. బీఆర్ఎస్ అధినేతకు బహుమతిగా ఇద్దాం.

### ఎగిరేది గులాబీ జెండానే..

- శ్రీనివాస్, నారాయణదాస్‌గూడ, చేవెళ్లటౌన్

చేవెళ్ల గడ్డపై ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురడం ఖాయం. కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారు. బీసీల కోసం గతంలో ఆయన అనేక ఉద్యమాలు చేశారు. బీసీలందరూ తమ ఓటును కారు గుర్తుకు వేసి కాసానికి మద్దతుగా నిలవాలి.

### పార్టీలకతీతంగా ఏకం కావాలి

-రాజగోపాలచారి, మాజీ ఎంపీపీ దోమ

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో బీసీలే ఉన్నారు. అందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ బిడ్డకు పోటీ చేసే అవకాశం ఇచ్చారు. అందువల్ల బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతున్న వారికి సరైన బుద్ధి చెప్పాలి. కాసానిని గెలిపించి బీసీల ఐక్యతను చాటాలి.

### బీసీల సత్తా చాటాలి

-నల్ల రామ్‌నాథ్, వికారాబాద్ జిల్లా బీసీ విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ, అయినాపూర్, దోమ

బీసీ యువత ఏ పార్టీలో ఉన్నా బీసీల ముద్దు బిడ్డ జ్ఞానేశ్వర్ గెలుపునకు కృషి చేయాలి. కాసాని జ్ఞానేశ్వర్ 96 బీసీ కులాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. అలాంటి వ్యక్తికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశాన్ని కల్పించారు. అందువల్ల పార్టీలకతీతంగా బీసీ యువత, ఓటర్లు ఏకమై ఈ ఎన్నికల్లో కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని.. మన సత్తాను చాటాలి.

### కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి

-బీ.రాజు ముదిరాజ్, బీసీ నాయకుడు, కొత్తగూడ

బీసీలను విస్మరించే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలంటే ఈ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలి. ఆయన బీసీల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తున్నారు. బడుగులు బలపడొద్దని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ఈ ఎన్నికల్లోనే తిప్పికొట్టాలి.

### లోక్‌సభలో బీసీల వాణి వినిపిస్తుంది..

-చింతల నవీన్‌కుమార్, ఐటీ ఉద్యోగి, కొత్తగూడ

నిస్వార్థంగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలి పించుకోవాల్సిన బాధ్యత ప్రతి బీసీపైనా ఉన్నది. ఆయన పార్లమెంట్‌కు వెళ్తే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి. మన వాణి లోక్‌సభలో వినిపిస్తుంది. ఓటు బ్యాంకుగా వాడుకునే రాజకీయ పార్టీల మాటలను నమ్మి మోసపోకుండా బీసీలు ఐక్యతతో ముందుకెళ్లాలి.

### బీసీలు మౌనం వీడాలి

-ప్రదీప్‌కుమార్, లింగాయత్ సంఘం నాయకుడు, బడంగ్‌పేట

బీసీలు మౌనం వీడాలి. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. మౌనంగా ఉండడంతోనే అధికారానికి దూరంగా ఉంటున్నాం. కాసాని గెలుపునకు బీసీల్లో ఉన్న అన్ని కులాలను ఏకం చేద్దాం. ఇంతకాలం వివిధ వర్గాల వారికి మద్దతు ఇచ్చాం.

### బీసీల ప్రాధాన్యత పెరుగుతుంది..

నాగరాజు, బీసీ సంఘం నాయకుడు, బడంగ్‌పేట

కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో బీసీ అభ్యర్థి అయిన కాసానిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో బీసీల ప్రాధాన్యత రాజకీయాల్లో మరింత పెరుగుతుంది. అన్ని పార్టీలు బీసీలకు సీట్లు ఇచ్చేందుకు ముందుకొస్తాయి. కాసాని గెలుపుతో బీసీల్లో చైతన్యం వస్తుంది.

### కాసాని విజయం.. బీసీల గెలుపు

-గోపాల్ ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి, యాలాల

బీసీల గొంతుకను గత ప్రభుత్వాలు అణచివేశాయి. ఇప్పుడు మన గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. అగ్రవర్ణ నాయకుల అహంకారపూరిత మాటలకు ఓటు ద్వారా సమాధానం చెప్పాలి. కొన్నేండ్లుగా బీసీలు రాజకీయంగా వెనుకబడిపోయారు. కాసాని గెలుపుతో బీసీల గొంతుక లోక్‌సభలో వినిపిస్తుంది. ఓటు మన చేతిలో ఉన్నది.. విజయం మన ముంగిట ఉన్నది. ఈ అవకాశాన్ని బీసీ బిడ్డలు చేజార్చుకోవద్దు.

### బీసీలు ఏకం కావాలి..

-చాకలి వెంకటేశ్, హాజీపూర్, యాలాల

కాంగ్రెస్ నాయకుల మాటలు బీసీలను అవమాన పర్చేలా.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. ఇప్పుడు బీసీల ఐక్యత చూపించాల్సిన సమయం ఆసన్నమైనది. రాజకీయంగా బీసీలను అగ్రవర్ణ నాయకులు ఎదుగనివ్వడంలేదు. బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకమై చేవెళ్లలో కాసానిని గెలిపించి మన సత్తాను చాటాలి.

### జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటాం..

-రవి, పట్లూర్, మర్పల్లి

బీసీలందరం ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ టికెట్ ఇవ్వడం సంతోషకరం. బీసీలను చిన్నచూపు చూస్తున్న పార్టీలకు కనువిప్పుకలిగేలా ఈ ఎన్నికల్లో కాసానిని గెలిపించుకుంటాం. బీసీలు ఐక్యంగా ఉంటే ఎలా ఉంటుందో అందరికీ అర్థమయ్యేలా చేస్తాం.

### బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని

- గోవర్ధన్, వికారాబాద్

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. మన సత్తా చాటాల్సిందే.

### పార్లమెంట్‌లో చర్చించేవారు కావాలి

-రాజు, శాస్త్రీపురం, రాజేంద్రనగర్

పార్లమెంట్‌లో తెలంగాణ సమస్యలపై చర్చించేవారు కావాలి. అందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తేనే అది సాధ్యమవుతుంది. కాంగ్రెస్, బీజేపీల ఎంపీ అభ్యర్థులు ఎప్పుడూ రాష్ట్ర సమస్యలపై మాట్లాడడంలేదు. రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందింది.

### జాతీయ పార్టీలు ప్రజలను పట్టించుకోవు..

-వెంకటరమణ, సులేమాన్‌నగర్ డివిజన్, రాజేంద్రనగర్

జాతీయ పార్టీలు మన సమస్యలను పట్టించుకోవు. ఎన్నికలప్పుడే ప్రజల మధ్య హడావుడి చేసి.. ఆ తర్వాత కనిపించవు. కానీ.. బీఆర్ఎస్ పార్టీ అలా కాదు.. తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ఆ పార్టీ ఏర్పడింది. కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలందరూ గెలిపించుకోవాలి. పార్లమెంట్‌లో బీసీల వాయిస్ వినబడాలంటే..బీసీ నాయకుడిని ఎంపీగా గెలిపించుకోవాలి.

# బీఆర్ఎస్ అంటే ప్రజలకు భరోసా

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్‌పీ కాలనీ పాదయాత్రలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, పార్టీ శ్రేణులు

మియాపూర్, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ అంటేనే ప్రజలకు సంపూర్ణ భరోసా అని, తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో అదే తరహాలో పాలన కొనసాగిందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆ భరోసాను అలాగే కొనసాగించునేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో బలహీన వర్గాల అభ్యర్థి కాసానిని గెలిపించుకుని పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని గెలుపుకోసం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఆర్‌పీకాలనీలో మాజీ కార్పొరేటర్ రంగారావు సహా పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ గురువారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. తొలి సీఎం కేసీఆర్ హయాంలో నియోజకవర్గం విశేష ప్రగతి సాధించిందన్నారు. రెండు దఫాలుగా చేవెళ్లపై గులాబీ జెండా ఎగిరిందని, ప్రజలందరి మద్దతుతో మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాసానికి మద్దతును కూడగట్టి అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపేందుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ శ్రేణులు, మహిళా నేతలు, కాలనీ నేతలు పాల్గొన్నారు.

– చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని రాం నరేశ్‌నగర్‌లో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా చేవెళ్ల అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధిని ఆహ్వానించాలని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు వేసే ఓటు వృథా అని, కారు గుర్తుపై ఓటు వేసి తెలంగాణ వాదాన్ని మరింతగా బలపర్చాలని, కాసానిని పార్లమెంటుకు పంపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు తదితరులు

## ఢిల్లీలో తెలంగాణ వాణి వినిపించాలంటే

# బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి

- మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం
- జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచార హోరు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రచారాన్ని చేపడుతున్న మున్సిపల్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఏప్రిల్ 25: తెలంగాణ ప్రాంత సమస్యలను ఢిల్లీ పార్లమెంట్‌లో వినిపించాలంటే బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవడం ఒక్కటే మార్గమని, కాంగ్రెస్, బీజేపీలను గెలిపించుకుంటే ఢిల్లీ పార్టీలు ఇచ్చిన స్క్రిప్టులకే పరిమితమని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత సమస్యలపై ఢిల్లీలో ప్రశ్నించే ఏకైక సత్తా బీఆర్ఎస్ పార్టీ ఎంపీలకే ఉంటుందని, పొరపాటునా బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటేసి గెలిపిస్తే ఐదేండ్లు తెలంగాణ ఆగం కావడం ఖాయమన్నారు. మన ప్రాంత సమస్యలను మనమే పరిష్కరించుకోవాలంటే ఢిల్లీలో కూడా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే ముఖ్యమని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 29, 27 డివిజన్లలో కుంట పార్క్, బండారి లేఅవుట్‌లో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, సూరారం డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లో మంత్రి సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సుభాష్‌నగర్ డివిజన్‌లో ఎస్ఆర్‌నాయక్‌నగర్, సుభాష్‌నగర్, ఏకలవ్యనగర్‌లో కార్పొరేటర్ హేమలత సురేశ్‌రెడ్డి, జీడిమెట్ల డివిజన్ పరిధిలో రాఘవేంద్రకాలనీ, ఏరోనాటికల్ ఎన్‌క్లేవ్, హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, వసంత్‌విహార్‌కాలనీ, దుర్గాఎస్టేట్స్, బుద్ధనగర్, వెన్నెలగడ్డ, సాయిసంకల్పనగర్ లలో మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, సీనియర్ నాయకులు సంపత్‌మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్, సమ్మయ్య నేత, నరేందర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు.

# మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి విజయం తథ్యం

**బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీరెడ్డి**

ఫిరోజ్‌గూడలో కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న రాగిడి రజనీరెడ్డి, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి తదితరులు

బాలానగర్, ఏప్రిల్ 25: మల్కాజిగిరి బరిలో ఉన్న రాగిడి లక్ష్మారెడ్డి విజయం తథ్యమని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీరెడ్డి అన్నారు. గురువారం బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి మహిళలను కలిసి కరపత్రాలు అందజేసి తన భర్త రాగిడి లక్ష్మారెడ్డి మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, మీ కుటుంబ సభ్యులందరూ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీ ఓటు ఎంతో విలువైనదని వృథా చేయరాదని సూచించారు. గతంలో మల్కాజిగిరి నుంచి గెలుపొందిన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరిని ఏం అభివృద్ధి చేశారో మీరే గుర్తించాలని ప్రజలకు సూచించారు. కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలా ఉన్నది.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు

మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డీసీలు రమేశ్, కృష్ణయ్య, ఎంటమాలజీ సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 25: కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో దోమల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్ల ఉప కమిషనర్లు రమేశ్, కృష్ణయ్య అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి, మూసాపేట జంట సర్కిళ్ల మలేరియా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని డీసీలు రమేశ్, కృష్ణయ్య, ఎస్‌డబ్ల్యూఎం ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మలేరియాను నివారించేందుకు ప్రజలంతా బాధ్యత తీసుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, నినాదాలు చేస్తూ చిత్తారమ్మ బస్తీ, శ్రీహరినగర్‌లో, పవర్‌నగర్, హబీబ్‌నగర్, ఆంజనేయనగర్, జనతానగర్, ముస్కీపేట, యాదవబస్తీ, మూసాపేట కాలనీల్లో ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దోమలతో మలేరియా, డెంగి లాంటి వ్యాధులు వచ్చి ప్రజలు అనారోగ్యంబారిన పడుతారన్నారు. దోమల నివారణకు జంట సర్కిళ్లలో చెరువులు, కుంటల్లో గుర్రపుడెక్క, వ్యర్థాలను తొలగిస్తున్నామన్నారు. కాలనీలు, బస్తీల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో రసాయనాలు చల్లడం తోపాటు ఫాగింగ్ చేపడుతున్నామన్నారు.కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ నాగేశ్, ఈఎఫ్ఏలు మహేందర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణ అందరి బాధ్యత

**కూకట్‌పల్లి జోన్ వైద్యాధికారి రాంకుమార్**



బాలానగర్‌లో దోమల నివారణకు అవగాహన ర్యాలీలో పాల్గొన్న కూకట్‌పల్లి జోన్ వైద్యాధికారి రాంకుమార్

బాలానగర్, ఏప్రిల్ 25: దోమల నివారణ అందరి బాధ్యత అని కూకట్‌పల్లి జోన్ వైద్యాధికారి రాంకుమార్ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బందితో కలిసి ఆయన అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మురుగునీరు నిల్వ ఉండటం వలన దోమలు ఇండ్లల్లోకి చేరి కాటు వేయడం ద్వారా మలేరియా, డెంగీ, మెదడువాపు, చికెన్‌గున్యా తదితర జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశాలుంటాయని తెలిపారు. దోమల నివారణకు నియంత్రణ మందులు చల్లాలని సూచించారు. వారానికి ఒకరోజు తప్పనిసరిగా ఫాగింగ్ చేయాలని సూచించారు. దోమల నివారణకు వాడే మందులను తినుబండారాలపై పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు కలిపేటప్పుడు, చల్లేటప్పుడు శరీరంపై పడకుండా చూడాలని సూచించారు. ఫాగింగ్ చేస్తున్న సమయంలో చిన్నారులను దూరంగా పెట్టాలని సూచించారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్,ఏప్రిల్25: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును గురువారం దుండిగల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలు అందించారు. అనంతరం వివిధ కార్యక్రమాలకు ఆహ్వానపత్రాలను అందించారు. అనంతరం వివిధ కార్యక్రమాలకు ఆహ్వానపత్రాలను అందించారు. సంబంధిత అధికారులకు ఫోన్‌లైన్లో మాట్లాడి సమస్యల పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజగూడ పార్టీ కార్యాలయంలో డివిజన్ ముఖ్య నాయకులు, బూత్ కమిటీ, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాచాటేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత



మియాపూర్, ఏప్రిల్ 25 : ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్‌కు చెందిన రమేశ్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం తన నివాసంలో రమేశ్‌కు గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇతర పార్టీల వారిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటూ ఆ పార్టీ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపునకు శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**కాలనీ సమస్యలకు పరిష్కారం**

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ బస్తీవాసులతో కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలోని మ్యాన్‌హోళ్లను సరిగా నిర్మించకుండా, ప్లాస్టరింగ్ చేయకుండా వదిలేశారని.. ఫలితంగా ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు చిక్కుకుపోయి ప్రవాహానికి ఆటంకంగా ఉందని కాలనీవాసులు వివరించారు. మ్యాన్‌హోళ్లకు ప్లాస్టరింగ్ పూర్తి చేయిస్తామని, పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలను తొలగించే చర్యలు చేపడతామని ఈ సందర్భంగా కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, కాలనీ ప్రతినిధులు నర్సింహులు, సిద్ధయ్య, నర్సింహ, రాంచందర్, గిరి, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడిగా మెరాజ్

బాలానగర్, ఏప్రిల్ 25 : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడిగా మెరాజ్ నియమితులయ్యారు. గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయనకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.మెరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి డివిజన్ మైనార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం పట్ల తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్, సీనియర్ నాయకులు నరేందర్‌గౌడ్, మక్కల నర్సింగ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, ఖదీర్ పాల్గొన్నారు.

# నిబంధనలకు లోబడే ఎన్నికల ప్రచారం చేయాలి

**ఏఆర్‌వో స్నేహ శబరీశ్**

రాజకీయ పక్షాలతో సమావేశంలో ఏఆర్‌వో, జడ్జీ స్నేహ శబరీశ్

మియాపూర్, ఏప్రిల్ 25:ఎన్నికల సంఘం నిర్దేశించిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) నిబంధలకు లోబడే రాజకీయ పక్షాలు తమ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించుకోవాలని నియోజకవర్గ ఏఆర్‌వో, జడ్జీ స్నేహ శబరీశ్ స్పష్టం చేశారు. అందుకు భిన్నంగా వ్యవహరించే రాజకీయ పక్షాలపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. మే 13వ తేదీన జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని ఆయా రాజకీయ పక్షాల ప్రతినిధులతో, పలు విభాగాల నోడల్ అధికారులతో కలిసి గురువారం తన కార్యాలయంలో ఏఆర్‌వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీసీ నిబంధనలను వివరించారు. అనంతరం ఏఆర్‌వో స్నేహ మాట్లాడుతూ.. సభలు, సమావేశాలు, పాదయాత్రలు, ఇంటింటి ప్రచారం విషయంలోనూ ఎట్టి పరిస్థితుల్లో నిబంధనలను విస్మరించరాదని,ఎప్పటికప్పుడు రాజకీయ పక్షాల ప్రచారాలపై తమ బృందాలు నిఘాను కలిగి ఉంటాయన్నారు. సభలు, సమావేశాలు, బైక్ ర్యాలీల నిర్వహణకు 24 గంటల ముందస్తు అనుమతులు తప్పక తీసుకోవాలని, నిబంధనల ప్రకారం వాటి మంజూరుకు సంబంధిత తమ అధికారులు అందుబాటులో ఉంటారని ఏఆర్‌వో తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైనందున...తమ వంతు బాధ్యతగా ఓటర్లకు అవి అందేలా రాజకీయ పక్షాలు తగు పర్యవేక్షణ చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో పలు కారణాలతో కొన్ని పోలింగ్ కేంద్రాలను మార్చినట్లు, ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఆయా రాజకీయ పక్షాల ప్రతినిధులు, ఈఆర్‌వో రజనీకాంత్‌రెడ్డి, ఆయా విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

– నియోజకవర్గ వ్యాప్తంగా ఓటరు స్లిప్పుల పంపిణీ జరగాలని, ప్రతి ఓటరుకు అందజేయాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కఠిన చర్యలు తప్పవని ఏఆర్‌వో స్నేహ శబరీశ్ హెచ్చరించారు. బీఎల్‌వో సూపర్‌వైజర్లతో ఆమె గురువారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులు సైతం స్లిప్పుల పంపిణీ ప్రక్రియపై తగు పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి వసతులపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, MEDCHAL - MALKAJGIRI DIST AT KLIKATPALLY
O.S.No.: 20 of 2024
Between:
Vadlapatla Srinivas
Rep. by his GPA Holder Smt. Vadlapatla Vasundhara
...Plaintiff
AND
The Tahasildar, Balanagar mandal, Medchal-Malkajgiri Dist.
... Defendants
To,
1) The Tahasildar, Balanagar mandal, Medchal-Malkajgiri Dist.
2) All concerned
Please take notice that the above suit vide O.S. No. 20 of 2024 is filed by the plaintiff against the defendants to declare him as legal heirs of Late Sri Vadlapatla Raja Rao and the said suit is posted on 02.05.2024 for your appearance and counter if any, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court on 02.05.2025 at 10.30 AM failing which the suit will be decided on merits in your absence.
//by order of the Hon'ble court//
Sd/- P.SRIMANNARAYANA Advocate
Off: LIG-96/7 IV Phase, KPHB Colony, Kukatpally, Hyderabad - 500085.
Ph. 9848954309